# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 138 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 08 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 138 08-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఈ నెల 14న ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు



**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 14న ఢిల్లీ వెళ్లనున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. 14న సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్ళి, మూడు రోజుల పాటు పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు. ముఖ్యంగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, జలశక్తి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సమావేశం కానున్నట్టు సమాచారం.

### నెల్లూరు రొట్టెల పండుగలో

# మంత్రి నారా లోకేశ్...



- నెల్లూరులోని ప్రఖ్యాత బారాషహీద్ దర్గాను సందర్శించిన మంత్రి నారా లోకేశ్
- మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి
- దర్గాలోని 12 మంది అమరవీరుల సమాధులపై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు
- స్వర్ణాల చెరువులో 'ఆరోగ్యం' రొట్టెను స్వీకరించిన లోకేశ్
- పండుగ నిర్వహణకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడి

**నెల్లూరు, జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నెల్లూరులో జరిగిన ప్రఖ్యాత రొట్టెల పండుగలో పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకల కోసం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. సోమవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాను లోకేశ్ సందర్శించారు. అక్కడ ఆయనకు ముస్లిం మత పెద్దలు ఘనంగా స్వాగతం పలికి, గలఫ్‌తో సత్కరించారు. అనంతరం, మహ్మద్ ప్రవక్త అనుచరులైన 12 మంది అమరవీరుల






- తరువాయి 2లో..



## క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్‌కు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




ఆంధ్రప్రదేశ్‌లో పాలన చేపట్టిన కూటమి ప్రభుత్వం, రాజధాని అమరావతిని అత్యాధునిక సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. "క్వాంటమ్ గేట్‌వే హబ్"గా అమరావతిని రూపొందించాలనే లక్ష్యంతో "క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్"కు అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు

- మిగతా 2లో..


## టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్

- సాధించాలి: సీఎం చంద్రబాబు
- రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష
- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు



**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా

- తరువాయి 2లో..




### నేడు శ్రీశైలంలో సీఎం

## చంద్రబాబు పర్యటన

- శ్రీశైల డ్యాం నుంచి నీటి విడుదల
- ప్రస్తుతం 880 అడుగులకు చేరుకున్న శ్రీశైలం డ్యాం
- ఎగువ నుంచి 1.62 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం
- ఇప్పటికే పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం శ్రీశైలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తి దిగువ నాగార్జున సాగర్‌కు నీరు విడుదల చేయనున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది. ఎగువ కృష్ణ,

- తరువాయి 2లో..






## ఈ నెల 14న ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 14న ఢిల్లీ వెళ్లనున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. 14న సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్ళి, మూడు రోజుల పాటు పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు. ముఖ్యంగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, జలశక్తి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సమావేశం కానున్నట్టు సమాచారం.




## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ వివాదంపై చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలి

### వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం

- తరువాయి 2లో..

### జగన్ చిత్తూరు పర్యటనకు

## పోలీసుల అనుమతి

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎల్లుండి చిత్తూరు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, పోలీసులు ఆయన పర్యటనకు అనుమతి ఇచ్చారు. అయితే, ఈ అనుమతిని కొన్ని కఠినమైన షరతులతో ఇచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా బంగారుపాళ్యం మార్కెట్ యార్డు పరిమిత విస్తీర్ణంలో ఉండటంతో, అక్కడ జగన్‌తో పాటు గరిష్టంగా 500 మందికే ప్రవేశం అనుమతిస్తామని పోలీసులు స్పష్టంగా పేర్కొన్నారు. మరిన్ని మంది చేర్చితే భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో ఈ ఆంక్షలు విధించారన్నారు.

**ర్యాలీలు, రోడ్ షోలు నిషేధం**

జగన్ పర్యటనలో ర్యాలీలు, రోడ్ షోలు వంటి కార్యక్రమాలకు పూర్తి నిషేధం విధించారు. ఈ చర్యలు శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. గత పర్యటనల్లో చోటు చేసుకున్న కొన్ని అవాంఛనీయ ఘటనలను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత ముందస్తు జాగ్రత్తలు

- తరువాయి 2లో..



### పార్టీలు కాదు..

## ప్రజలే ముఖ్యం

- 15 ఏండ్లపాటు అధికారం మనదే -పవన్ కల్యాణ్
- మనస్పర్థలు, కలహాలకు చోటురానివ్వొద్దు
- ప్రత్యర్థి పార్టీలకు అస్సలు చాన్స్ ఇవ్వొద్దు
- అసంతృప్తులు ఉన్నా కలిసి పనిచేయాలి
- చేతికున్న అన్ని వేళ్లు ఒకేలా ఉండవు
- అయినా బిగించిన పిడికిలిలా కూటమి ఉండాలి
- సీనియర్ నేత చంద్రబాబు చాతుర్యం ఏపీకి అవసరం
- 2029లో వైసీపీ ఎట్లా అధికారంలోకి వస్తుందో చూస్తాం
- జనసేన, కూటమి లీడర్లకు ఉపముఖ్యమంత్రి పవన్ ఉద్బోధ
- పవన్ కీలక వ్యాఖ్యలపై ఏపీ, తెలంగాణలో పెద్ద ఎత్తున చర్చ

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** పార్టీలు కాదు.. ప్రజలే తనకు ముఖ్యమని, ఎవరెన్ని అనుకున్నా ప్రజా సంక్షేమం కోసం మరో 15 ఏండ్లపాటు ఏపీలో కూటమి ప్రభుత్వం కొనసాగాలని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ, తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారాయి.. కూటమి

- తరువాయి 2లో..





### జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే

## లక్ష్యానికి చేరువవుతాం..

### మంత్రి నారా లోకేష్..

**అమరావతి జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** జీవితంలో సవరణ స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువ అవుతామని రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలో ఆధునికరించిన విఆర్సీ పాఠశాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంట రాగా పాఠశాల మొత్తం కలియతిరిగారు. డిజిటల్ తరగతి గదులను, రోబోటిక్ ల్యాబ్, హైడ్రోఫోలిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వివిధ రకాల ఆట వస్తువులతో కూడిన ఆట స్థలాన్ని మంత్రి సందర్శించారు. ఉపాధ్యాయులను, ఆయాలను సైతం ఆత్మీయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. విద్యార్థులతో కలిసి సరదాగా క్రికెట్, వాలీబాల్ ఆటలాడారు. అనంతరం విఆర్సీలో నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ 150 ఏళ్ల విఆర్సీ పాఠశాల గత

- తరువాయి 2లో..

# నిమిషాల్లో రోడ్డు మాయం..



**అమెరికాలోని టెక్సాస్‌లో వరద బీభత్సానికి ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 82కు చేరింది. పదుల సంఖ్యలో ప్రజల ఆచూకీ గల్లంతైంది. కెర్ కౌంటీలో ప్రాణాలు కోల్పోయిన వారిలో 40 మంది పెద్దలు, 28 మంది చిన్నారులు ఉన్నారు. తాజాగా ఆ రాష్ట్రంలోని లానో నది, కింగ్స్‌ల్యాండ్ స్లాబ్‌కు చెందిన ఓ వీడియో మెరుపు వరద తీవ్రతను కళ్లకు కట్టింది. జులై 4వ తేదీన కేవలం నిమిషాల వ్యవధిలోనే నీటి ప్రవాహం ఉగ్రరూపం దాల్చింది. తన దారికి అడ్డువచ్చిన అన్నింటినీ ఈడ్చుకుపోయింది.**

సోమవారం కూడా టెక్సాస్‌లో వరదలు రావొచ్చని అధికారులు హెచ్చరించారు. దాదాపు 41 మంది ఆచూకీ గల్లంతు కావడంతో వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. వీరిలో క్యాంప్ మైస్టిక్‌లోని 10 మంది బాలికలు, ఒక కౌన్సలర్ ఉన్నారు. వాస్తవానికి గ్వాడల్పే నది పక్కనే ఉన్న ఈ క్యాంప్ కేవలం రెండు గంటల్లో 20 అడుగుల నీటిలో మునిగిపోయింది.

వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమవుతున్నారు. టెక్సాస్‌లోని ప్రతినిధులతో కలిసి పని చేస్తున్నామని ట్రంప్ తెలిపారు.

## మోహన్‌బాబు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా

హైదరాబాద్ జులై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


నటుడు మంచు మోహన్‌బాబు పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. విలేకరి రంజిత్‌పై దాడి చేసిన ఘటనలో మోహన్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని ఇటీవల మోహన్‌బాబు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై వాదనలు వినిపించడానికి పోలీసుల తరఫు న్యాయవాది సమయం కోరడంతో.. తదుపరి విచారణను హైకోర్టు 9వ తేదీకి వాయిదా వేసింది.



# కుపోలా.. ప్రపంచాన్ని చూపించే కిటికీ..!

**మనం ఇంటి కిటికీ నుంచి చూస్తే వీధి మొత్తం కూడా కనిపించదు.. కానీ, ఓ కిటికీ తీస్తే ప్రపంచం మొత్తాన్ని చూడొచ్చు. దానిపేరే కుపోలా. భూమికి దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తున ప్రయాణించే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఉన్న విండో అది. వ్యోమగాములు అక్కడికి చేరుకొన్నప్పుడు పుడమి, విశ్వం సౌందర్యాన్ని చూసి మైమరిచిపోతారు. కుపోలా.. అంటే ఇటాలియన్ భాషలో డోము అని అర్థం.**





1990ల్లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర నిర్మాణం మొదలుపెట్టారు. దీనిలో పలు మాడ్యుళ్లు ఉన్నాయి. వీటిల్లోని ట్రాంక్విలిటీ అనే మాడ్యూల్‌ను 2010లో డిస్కవరీ స్పేస్ షటిల్ సాయంతో ఐఎస్ఎస్‌కు చేర్చారు. దీంతోపాటు కుపోలా అనే ఏడు అద్దాల కిటీకీలతో ఉన్న గాజు గది వంటి దానిని కూడా పంపించారు. ఇది 2.95 మీటర్ల చుట్టుకొలత.. 1.5 మీటర్ల ఎత్తుతో ఉంటుంది. దీని బరువు 1,880 కిలోలు. మధ్యలో ఓ భారీ అద్దపు కిటికీ.. చుట్టూ ఆరు గాజు కిటీకీలతో పుష్పం డిజైన్‌ను తలపిస్తుంది. అతిపెద్దదైన విండో వృత్తాకారంలో 80 సెంటీమీటర్లు ఉంటుంది. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి కుపోలాను ఐఎస్–ఎస్‌కు అనుసంధానించి 15 ఏళ్లు పూర్తయింది.

### వద్దు అనుకొని వదిలేసిన నాసా..

కుపోలా రాక ముందు వ్యోమగాములు భూమిని చూడాలంటే కేవలం ఒక కిటికీ మాత్రమే ఉండేది. తొలుత నాసా–బోయింగ్ కలిసి కుపోలాను నిర్మించాలని అనుకొన్నాయి. కానీ, వ్యయనియంత్రణలో భాగంగా దీనిపై వేటు వేశాయి. నాసాతో ఉన్న బార్టర్ ఒప్పందం ప్రకారం ఐరోపా స్పేస్ ఏజెన్సీ 1998లో ఈ ప్రాజెక్టును స్వీకరించింది. ఎలినియా స్పాజియో అనే సంస్థ దీని డిజైన్, డెవలప్‌మెంట్, ఇంటిగ్రేషన్‌ను చూసుకొంది.

### ఉల్కల నుంచి రక్షణ..

అంతరిక్ష శకలాలు, ఉల్కలు తగిలి ఈ అద్దాలకు గీతలకు పడకుండా ప్రత్యేకమైన షట్టర్లు ఉంటాయి. వీటిని తెరిచేందుకు ప్రత్యేకమైన నాబ్ ఉంటుంది. అవసరమైనప్పుడు మాత్రమే కుపోలా షట్టర్లు తెరుస్తారు. ఇక్కడి నుంచి స్పేస్ స్టేషన్ బయట భాగం ఎలా ఉందో నేరుగా కంటితో చూడటం సాధ్యమవుతుంది. దీంతోపాటు దాని రోబోటిక్ చేతుల కదలికలను గమనించవచ్చు. ఇక ఆఫ్ డ్యూటీలో ఉన్న ఆస్ట్రోనాట్‌లు ఇక్కడికి వచ్చి పుడమి సౌందర్యాన్ని, అంతరిక్ష అందాలను వీక్షిస్తూ సేదదీరుతుంటారు. "అంతరిక్ష కేంద్రంలోని వ్యోమగాములను పుడమితల్లితో అనుసంధానించే బొడ్డు తాడులాంటిది కుపోలా" అని దీని నిర్మించిన ఎలినియా స్పాజియో అనే ఐరోపా కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ డోరియాన బఫ్ పేర్కొన్నారు. శనివారం భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇక్కడ పలు ప్రయోగాలు నిర్వహించారు. ఈసందర్భంగా తీసిన చిత్రాలు వైరల్‌గా మారాయి.

# టెక్నాలజీతో కొత్త ముప్పు..
## మీ మెదడును హ్యాక్ చేయొచ్చు!

- మెదడును హ్యాక్ చేయడం సైన్స్ ఫిక్షన్ కాదని హెచ్చరిస్తున్న నిపుణులు
- బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీతో కొత్త ముప్పులు
- మెదడు నుంచి వచ్చే సిగ్నల్స్ దొంగిలించి ఆలోచనలు తెలుసుకునే ప్రమాదం
- మానసిక స్వేచ్ఛను కాపాడేందుకు 'కాగ్నిటివ్ లిబర్టీ' హక్కు అవసరమన్న వాదన
- మెదడుకు సైబర్ భద్రత కల్పించేందుకు వస్తున్న 'న్యూరోసెక్యూరిటీ' రంగం



మనిషి మెదడును హ్యాక్ చేయడం అనేది ఇప్పటివరకు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూశాం. కానీ, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఇది భవిష్యత్తులో నిజమయ్యే ప్రమాదం ఉందని న్యూరోసైన్స్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్రెయిన్–కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీ ఈ సరికొత్త ముప్పునకు దారులు తెరుస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### టెక్నాలజీతో ముప్పు ఎలా?

ఆలోచనల ద్వారా కంప్యూటర్లు, ఇతర పరికరాలను నియంత్రించేందుకు బీసీఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. శరీరంలో అమర్చే ఇంప్లాంట్లు లేదా తలపై ధరించే సెన్సార్ల ద్వారా ఇది పనిచేస్తుంది. అయితే, ఈ సాంకేతికతే హ్యాకర్లకు ఒక ఆయుధంగా మారవచ్చని కార్నెల్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరించింది. హ్యాకర్లు మెదడు నుంచి కంప్యూటర్‌కు వెళ్లే డేటాను అడ్డగించి, మన ఆలోచనలను చదివే ప్రమాదం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాదు, మెదడుకు పంపే సిగ్నల్స్‌ను తారుమారు చేసి మన భావోద్వేగాలు, నిర్ణయాలు, ప్రవర్తనను కూడా ప్రభావితం చేయవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు, పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు వాడే డీప్–బ్రెయిన్ స్టిమ్యులేటర్లను హ్యాక్ చేసి, మెదడు పనితీరును మార్చేయగలరని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ గ్లోబల్ క్యాంపస్ నివేదిక పేర్కొంది.



### మానసిక స్వేచ్ఛకు గ్యారెంటీ ఏది?

ఈ టెక్నాలజీ వల్ల 'న్యూరోప్రైవసీ' అనే కొత్త సమస్య తెరపైకి వచ్చింది. మన మెదడులోని డేటా బయటకు తెలిస్తే, అనారోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత ఆలోచనలు బహిర్గతమవుతాయి. దీన్ని నిపుణులు 'కాగ్నిటివ్ లిబర్టీ' (మానసిక స్వేచ్ఛ) ఉల్లంఘనగా అభివర్ణిస్తున్నారు. ప్రతి వ్యక్తికి తమ ఆలోచనలపై పూర్తి నియంత్రణ, గోప్యత ఉండే హక్కును కల్పించాల్సిన అవసరం ఉందని టైమ్ నివేదిక నొక్కి చెప్పింది.

### పరిష్కారంగా 'న్యూరోసెక్యూరిటీ'!

అయితే, ప్రస్తుతం విస్తృత స్థాయిలో 'మైండ్ కంట్రోల్' చేసేంత శక్తివంతమైన టెక్నాలజీ అందుబాటులో లేదని యునెస్కో కొరియర్ స్పష్టం చేసింది. అయినప్పటికీ, భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేందుకు నిపుణులు 'న్యూరోసెక్యూరిటీ' అనే కొత్త విభాగాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కంప్యూటర్లను కాపాడే సైబర్ సెక్యూరిటీ తరహాలోనే, మెదడుకు అనుసంధానించిన పరికరాలను ఎన్‌క్రిప్షన్, సురక్షిత ప్రోటోకాల్స్ ద్వారా రక్షించడమే దీని లక్ష్యం. బీసీఐ టెక్నాలజీ వైద్య రంగం నుంచి వినియోగదారుల చేతికి వస్తున్న తరుణంలో, కఠినమైన భద్రతా నియమావళి, నైతిక మార్గదర్శకాలు తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.








## ఇది ప్రపంచంలోనే..
# అందమైన గ్రామాల్లో ఒకటి
## ఆనంద్ మహీంద్రా

- కేరళలోని కడమకుడి గ్రామంపై ఆనంద్ మహీంద్రా ప్రశంసలు
- భూమిపై ఉన్న అందమైన గ్రామాల్లో ఇదొకటని కితాబు
- ఈ డిసెంబర్‌లో కడమకుడిని సందర్శించనున్నట్లు వెల్లడి
- కొచ్చి పర్యటనలో భాగంగా ఈ గ్రామానికి వెళ్లనున్నట్లు ట్వీట్
- కొచ్చి నగరానికి కేవలం అరగంట దూరంలోనే ఈ గ్రామం

ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో ఎంతో చురుకుగా ఉంటారు. ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకుంటూ నెటిజన్లను ఆకట్టుకుంటారు. తాజాగా ఆయన కేరళలోని ఒక అందమైన గ్రామంపై చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. కొచ్చి నగరానికి సమీపంలో ఉన్న కడమకుడి అనే గ్రామాన్ని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. భూమి మీద ఉన్న అత్యంత సుందరమైన గ్రామాలలో కడమకుడి ఒకటిగా తరచూ జాబితాలో నిలుస్తుందని ఆనంద్ మహీంద్రా తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అంతేకాదు, ఈ గ్రామాన్ని సందర్శించాలని తాను ఎప్పటినుంచో అనుకుంటున్నానని, తన బకెట్ లిస్ట్‌లో ఇది ఉందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో ఒక వ్యాపార పర్యటన నిమిత్తం కొచ్చి వెళ్తున్నానని, ఆ నగరానికి కేవలం అరగంట ప్రయాణ దూరంలోనే కడమకుడి ఉందని, కాబట్టి ఈసారి తప్పకుండా ఆ గ్రామాన్ని సందర్శిస్తానని ఆయన వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా ట్వీట్‌తో ఈ ప్రాంతం మరోసారి వార్తల్లో నిలిచింది.

### కడమకుడి ప్రత్యేకతలు.. చేరుకోవడం ఎలా?

కడమకుడి అనేది కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో, కొచ్చి నగర శివార్లలో ఉన్న చిన్న చిన్న దీవుల సమూహం. ఇక్కడి ప్రశాంతమైన కాలువలు, పచ్చని వరి పొలాలు, చేపల పెంపకం, తాటి కల్లు గీత వంటి గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. ఎర్నాకుళం నుంచి వరపుళ వెళ్లే బస్సులో ఎక్కి ఎస్ఎన్‌డీపీ జంక్షన్ బస్ స్టాప్‌లో దిగాలి. అక్కడి నుంచి ఆటోలో కడమకుడి వెళ్లవచ్చు. లేదంటే, కొచ్చి లేదా సమీప నగరాల నుంచి నేరుగా ట్యాక్సీలో కూడా ప్రయాణించవచ్చు.






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 08 జులై 2025

## ఇమ్మిడివరప్పాడులో ఎమ్మెల్యే పర్యటన



**అమలాపురం, జులై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ జడ్పీటీసీ అధికారి జయ వెంకటలక్ష్మి, మట్ట మహాలక్ష్మి ప్రభాకరరావు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, మందా గేద్దయ్య, మడపల్లి యాకోబు, సినగన మల్లేశ్వరరావు, యలగాన శ్రీనివాసరావు, ఈతకోట నాగేశ్వరరావు, తిరుమనాథం మురళి, మందా దుర్గారావు, వంకాయల ప్రసాద్, ఆకుల సత్తిబాబు, చంద్రావు, రామలింగేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కళా వెంకట్రావు 125వ జయంతి వేడుకలు

### -ముఖ్యఅతిథిగా చిర్ల జగ్గిరెడ్డి.





**రావులపాలెం: జూలై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు 125వ జయంతిని ఆయన కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. రావులపాలెం జాతీయ రహదారి సమీపంలోని కళా వెంకట్రావు సెంటర్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఆయన విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. గజమాలతో అలంకరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. ఆయన కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కళా వెంకట్రావు కోనసీమ, ముఖ్యంగా రావులపాలెం ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారు. నేడు కోనసీమకు ముఖద్వారంగా పేరుగాంచిన రావులపాలెం మీదుగా జాతీయ రహదారి ఏర్పాటుకు అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసి, దాన్ని సాధించారు. ఆయన ముందుచూపు వల్లే ఈ ప్రాంతం అభివృద్ధి పథంలోకి అడుగు పెట్టగలిగింది అని తెలిపారు. అలాగే ఈ విగ్రహాన్ని జాతీయ రహదారిపై ఏర్పాటు చేయడానికి నా తండ్రి చిర్ల సోమసుందర్ రెడ్డి ఢిల్లీ వెళ్లి సంబంధిత అనుమతులు తీసుకువచ్చారు అని జగ్గిరెడ్డి గుర్తుచేశారు. కళా వెంకట్రావు మునిమనవడు కళా వెంకట్రావు మాట్లాడుతూ మా తాతగారు కోనసీమ అభివృద్ధికి చేసిన సేవలు మా కుటుంబానికి గర్వకారణం. ఈ జయంతి వేడుకల్లో మా కుటుంబ సభ్యులంతా పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను దుస్సాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సీనియర్ లాయర్ వేణు, సఖినేటి వాకులరాజు, వెలగల సత్తిరెడ్డి, కొట్టు సత్యనారాయణ, బొక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి భారీ విరాళం



**ఐ పోలవరం జూలై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మురమళ్ల గ్రామంలో నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి సోమవారం ఒక భక్తుడు భారీ విరాళం అందించారు. పోరంకి వాస్తవ్యులు దేవునిపల్లి రాంబాబు పద్మావతి దంపతులు రు లి50000 (యాభైవేలు) శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందించారు. ఈసందర్భంగా దాతలకు స్వామి చిత్రపటం, శేష వస్త్రం, ప్రసాదం అందించి సత్కరించారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దాతకు ప్రత్యేక దర్శనం అందించారు. ఈసందర్భంగా ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ దాతను అభినందించారు.

## సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల



**అల్లవరం జులై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం మండలం, గోడితిప్ప గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, మాజీ అధికారి జయవెంకటలక్ష్మి, పచ్చిమాల ఏడుకొండలు,కొప్పాడి ఈశ్వరరావు దానయ్య నాయుడు, కావలి నాగమ్మ, బొంతు మురలీకృష్ణ, చిట్టినేడి దానయ్య నాయుడు, కోప్పాడి సత్యవెంకట నాగరాజు, పెనుపోతు నాగేశ్వరరావు, కొల్లు కృష్ణ, కొల్లు ముత్యాలు, బసవ సింహాద్రి, కొల్లు సత్యనారాయణ మరియు టిడిపి నాయకులు, పాల్గొన్నారు










## కూటమితోనే పేదలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు



**అమలాపురం, జులై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)ల**

అమలాపురం మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ అధికారి జయవెంకటలక్ష్మి, మట్ట మహాలక్ష్మి ప్రభాకరరావు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, మందా గేద్దయ్య, మడపల్లి యాకోబు, సినగన మల్లేశ్వరరావు,యలగాన శ్రీనివాసరావు, ఈతకోట నాగేశ్వరరావు, తిరుమనాథం మురళి, మందా దుర్గారావు, వంకాయల ప్రసాద్, ఆకుల సత్తిబాబు,చంద్రావు, రామలింగేశ్వరరావు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు









## ఉప్పలగుప్తం మండలం, గోపవరం గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు




**ఉప్పలగుప్తం జూలై 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఉప్పలగుప్తం మండలం, గోపవరం గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు , గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమంలా గురించి ప్రజలకు వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్న గౌరవ ఎమ్మెల్యే ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో మాజీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ జేపీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, గుత్తుల నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పండు వెంకటేశ్వరరావు, ఆకేటి పెద్ద, పెయ్యల దుర్గారావు , చీకట్ల ఏసుబాబు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, రవణం మధు ఆకుల వెంకటరమణ, అయితే బత్తుల వెంకటకృష్ణారావు, కొంకి సాయిబాబు, అయితబత్తుల మహేష్, అయితాబత్తుల జితేంద్ర, పెమ్మిరెడ్డి సురేష్ ఎం, కట్టా సాయిబాబు, మన్నె వెంకన్న, మూలపర్తి సిద్దయ్య, కటికిదల సుబ్బారావు, మాదే అరవిందు, తిరుకోటి చిట్టిబాబు, పి. శ్యామలరావు మరియు తదితరులు పాల్గొన్నారు









## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**కాట్రేనికోన, జూలై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం కాట్రేనికోన మండలంలో సోమవారం ఘనంగానిర్వహించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగ హక్కుల యోధుడు, వారి ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కాట్రేనికోన తామర చెరువు గ్రామంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును కోసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు సత్తాల ప్రసాద్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిర్విరామ పోరాటం ద్వారా తమ జాతికి కొన్ని హక్కులు కల్పించారనీ జాతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెల్లూరీ రాజబాబు, సత్తాల డేవిడ్ రాజ్, చెల్లూరు నాగేశ్వరరావు, లంక వెంకటేశ్వరరావు, చెల్లూరి సుభాష్, కొడమంచిలి ప్రవీణ్ కుమార్, చెల్లూరి లక్ష్మీనారాయణ, అయినవిల్లి బైరవ స్వామి, ఉందుర్తి అర్జున్, సత్తాల నాగార్జున, సత్తాల ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు గ్రామ యువత పాల్గొన్నారు.

## శాకంబరీగా విజయలక్ష్మి దుర్గాదేవి

**కాట్రేనికోన, జూలై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తొలి ఏకాదశి పండుగ సందర్భంగా కాట్రేనికోన మండలం చింతల మెరక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విజయలక్ష్మి దుర్గాదేవి అమ్మ వారికి పలు రకాల కూరగాయలతో శాకంబరి అలంకరణ చేశారు. ఆలయ పురోహితులు ఆకొండి శ్రీకాంత్ శర్మ అమ్మవారి ని అలంకరణ చేసి ఆషాఢ మాసం విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంసాని వీరలక్ష్మి, సునీత, దుర్గా భవాని ,తులసి ,దుర్గ, బి.వెంకటలక్ష్మి,, జి అనూష, జి.లక్ష్మీ,,వి.సరిత తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి:సిపిఐ




**చింతలపూడి, జూలై 7 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి. మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, మెరుగైన పునరావాసంతో పాటు ఉపాధి కల్పించాలని సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవకృష్ణ చైతన్య సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు.సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు చింతలపూడి, యర్రగుంటపల్లి రాధా గార్డెన్స్ లో జులై 5, 6, 7 తేదీలలో జరిగిన సభలలో ఆమోదించిన తీర్మానాలను సోమవారం నాడు వారు చింతలపూడి విలేకరులకు తెలిపారు. చింతలపూడిలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బండి వెంకటేశ్వరరావు మహాసభలో చేసిన తీర్మానాలను మీడియాకు రిలీజ్ చేశారు.మహాసభ 45 మంది జిల్లా సమితి సభ్యులను, 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నది. జిల్లా కార్యవర్గ సభ్యులుగా మన్నవ కృష్ణ చైతన్య, బండి వెంకటేశ్వరరావు, ఎండి.మున్నీర్, కారం దారయ్య, బాడిశ రాము, జెవి. రమణ రాజు, యు. హేమ శంకర్, ఆర్ఎస్ డాంగే, వరక శ్యామల, నిమ్మగడ్డ నరసింహ, కొన్నే లక్ష్మయ్య, తొర్లపాటి బాబు (ఆహ్వానితులు) ఎన్నికయ్యారు.పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన సందర్భంగా ప్రకటించిన 45. 72 మీటర్ల ఎత్తులోనే నిర్మించాలని మహాసభ తీర్మానించింది. ఏజెన్సీ ఏరియాలో దశాబ్దాల తరబడి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులు గిరిజన ఇతర పేదలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానించింది. ఏలూరు జిల్లా చింతలపూడి నూజివీడు నియోజకవర్గాలతో పాటు ఎన్టీఆర్ జిల్లాకు సాగు నీరు త్రాగునీరుకు ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకం పేజ్ 1 మరియు పేజ్ 2 నిర్మాణ పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానం చేసింది.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతూ మహాసభ తీర్మానించింది. చింతలపూడి లో బొగ్గు నిల్వలను వెలికి తీయాలని తద్వారా నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరుతూ మహాసభ తీర్మానించింది. జిల్లాలో వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూములను సమితులలో పనిచేస్తున్న సభ్యులకు వ్యక్తిగత చెట్టు పట్టాలు ఇచ్చి పర్యావరణాన్ని రక్షిస్తూ మరియు పేద ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు తీర్మానం చేసింది. పెదవేగి లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం విడనాడాలని మహాసభ తీర్మానించింది.జిల్లాలో నూజివీడు నియోజకవర్గ మరియు ఇతర మండలాలలో పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు, అటవి బంజరులకు పట్టాలు ఇవ్వాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ మహాసభ తీర్మానం చేసింది. రాష్ట్రంలో, ఏలూరు జిల్లాలో మహిళల పట్ల బాలికల పట్ల జరుగుతున్న దాడులను, అకృత్యాలను, వేధింపులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మహాసభ డిమాండ్ చేసింది. ముంపు మండలాల లో వలస గిరిజనులను ఎస్టీలుగా గుర్తించి వారందరికీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానించింది. చింతలపూడి, జంగారెడ్డి గూడెం మీదుగా వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారికి రైతులు ప్రజలకు ఉపయోగపడే విధంగా సర్వీస్ రోడ్లను నిర్మించాలని మహాసభ ప్రభుత్వాలను కోరుతూ తీర్మానం చేసింది.చింతలపూడిలో ఆర్టీసీ బస్ డిపో ని ఏర్పాటు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి వ్యవసాయ ఆధార పరిశ్రమలను జిల్లాలో పెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, జిల్లాలో రైతులు పండించిన వరి, పామాయిల్, కోకో, పత్తి, మిర్చి, తదితర వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వంను కోరుతూ సిపిఐ జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. జిల్లాలో మిగులు భూములు, బంజర్లు, అటవీ బంజర్లు భూములేని నిరుపేదలకు కుటుంబానికి హెక్టార్ చొప్పున భూమిని పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానం చేసింది. జిల్లాలో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వాస్తవ లబ్ధిదారులకు అప్పగించాలని మహాసభ డిమాండ్ చేస్తూ తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే కేటాయించాలని మహాసభ డిమాండ్ చేసింది. జిల్లాలో 80% పూర్తయిన ఏలూరు నూజివీడు జంగారెడ్డిగూడెం పట్టణాలలో ఉన్న టిడ్కో ఇండ్లను డీడీలు కట్టిన లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని కోరుతూ మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అమలకుతక్షణమే పూనుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేసింది.సిపిఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు చింతలపూడిలో జయప్రదంగా నిర్వహించడానికి కృషి చేసిన ఆహ్వాన సంఘం వారికి, సిపిఐ మండల సమితి వారికి, మహాసభ జయప్రదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొర్లపాటి బాబు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల గురవయ్య, దొంతా కృష్ణ, తొర్లపాటి రాజు, ముళ్ళగిరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధం, హిందూ దేవాలయాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి

### -అజ్జరపు హరిబాబు డిమాండ్



**రాజమహేంద్రవరం, జూలై 7(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పదో తేదీ నుంచి గోవధ నిషేధం, హిందూ దేవాలయాల పరిరక్షణ, విషయంలో ఏడు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష ఆమరణ నిరాహారదీక్షగా మారబోతోంది. ఈనెల 10వ తేదీ నుంచి మాతృ రూపిణి సేవా సంస్థ మందిరంలో అజ్జరపు హరిబాబు నిరవధిక ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఈ విషయాలను సోమవారం నాడు మందిరంలో పాత్రికేయ సమావేశంలో వెల్లడించారు. తాము ఎన్నో నెలలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ వచ్చామని ఎక్కడా స్పందన కనిపించలేదు అన్నారు. కనుక ఈనెల 10 నుంచి ఆమరణ దీక్ష కు పూనుకున్నట్లు తెలిపారు 9వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు వెల్లడించారు. తమ ప్రధాన డిమాండ్ హైందవ లోకమంతా హర్షిస్తోందని తెలియజేశారు తమ డిమాండ్లు హామీ ఇవ్వడానికి ప్రభుత్వానికి ఎంతో సమయం పట్టదని కానీ ఎందుకో శ్రద్ధ చూపట్లేదు అన్నారు. కనుక ఈ నెల 10 నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు అజ్జరపు హరిబాబు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు దేశి రెడ్డి బలరామ నాయుడు, నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దూర్వాసుల సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త కృష్ణశాస్త్రి మాతృ రూపిణి సేవా సంస్థ నిర్వాహకులు భాస్కర్ రెడ్డి , బిజెపి నాయకులు నిడమర్తి వెంకట్, హిందూ చైతన్య వేదిక నాయకులు ఋషి, యువజన బ్రాహ్మణ నాయకుడు శ్రీపాద సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 9న శ్రమజీవుల పోరాటం చరిత్రలో నిలవాలి

### -ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు



**ఏలూరు, జూలై 7 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** దేశవ్యాప్తంగా ఈ నెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మె మహోద్యమంగా నిర్వహించాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,దాని భాగస్వామ్య పక్షాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక,కర్షక హక్కుల అణిచివేత చర్యలను ప్రతిఘటించాలని ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వంగాయ గూడెం సర్కిల్ ఆఫీస్ వద్ద ఈనెల 9న జరగబోయే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే దేశంలోని కార్మిక వర్గం బానిసత్వంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఉధృత పోరాటం నిర్వహించాలన్నారు.కాంట్రాక్ట్ విధానంలో ఉన్న మున్సిపల్ కార్మికులను 2002లో ఔట్సోర్సింగ్ కార్మికులుగా మార్చేశారని దీంతో ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పని దినాలను 10 గంటలకు పెంచుతూ క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయం కార్మిక చట్టాలను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలి వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ఈనెల 9వ తేదీన జరగబోయే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో వంశి, జానకిరామ్, కిలారి వెంకన్న బాబు, నాగేశ్వరరావు, ప్రవీణ్, నవీన్ చందు, సురేష్, వీరబాబు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 10 వరకు వీధి విక్రయదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ : కలెక్టర్



**రాజమహేంద్రవరం, జూల్కె 7(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)::** నగరపాలక సంస్థ పరిధిలో వీధి విక్రయదారుల నూతన గుర్తింపు కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ఈనెల 10వ తేదీతో గడువు ముగుస్తుందని జిల్లా కలెక్టర్, కమిషనర్(ఎఫ్ఎసి) పి ప్రశాంతి ఓ ప్రకటనలో తెలిపారు. వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత నెల రోజులుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుండగా.. వీరందరికీ త్వరలోనే ఐడీ కార్డులు, వెండిరగ్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఆర్ఎంసి నూతనంగా ఇచ్చే కార్డులే ప్రామాణికమని.. కనుక నగరంలోని ప్రతి వీధి వ్యాపారి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేదా మీమీ ప్రాంత పొదుపు సంఘాల ఆర్పీలను కానీ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలను సంప్రదించవలసిందిగా సూచించారు. ఇందుకోసం వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేయుచున్న వ్యక్తి పాస్ పోర్ట్ ఫోటో), డిక్లరేషన్ పత్రం, నివాసపత్ర ఆధారం, గతంలో స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు నకలు, నగరపాలక సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు నకలు, ఆధార్ కార్డు, అర్జీదారుని ఫోన్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నకలు తదితర గుర్తింపు పత్రాలతో అర్జీలను సమర్పించవలసి ఉంటుందన్నారు. అర్జీల స్క్రూటిని అనంతరం శాశ్వత గుర్తింపు కార్డులను వీల్కెనంత త్వరలో మంజూరు చేస్తామని, వీటి ఆధారంగా జోన్ల కేటాయింపు చేపడతామన్నారు. కనుక ప్రతి ఒక్క తోపుడు బండి వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉన్నచో 7901610072 నెంబర్ కు కాల్ చేయవలసిందిగా తెలియజేశారు

## రమణాశ్రమాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



**రౌతులపూడి, జూలై 7 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని రాచపల్లి గ్రామం లో వెలసిన (రమణాశ్రమం) అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయంను ఆంధ్ర అరుణాచలంగా ప్రసిద్ధిగాంచింది. ఈ ఆశ్రమాన్ని శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి సోమవారం దర్శించుకున్నారు. వివిధ హోమాలు మరియు మహా శివ భక్తులైన 63 మంది నాయనార్ల విగ్రహాల ప్రతిష్టామహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 63 మంది నాయనార్లపై ముద్రించిన పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, జూలై 7(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కూటమి పాలనలో ఎలాంటి ఇబ్బందులూ లేవని సంతోషంగా ఉన్నామని మహిళలు చెబుతున్నారని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ 3వ వార్డు టీడీపీ ఇన్చార్జి కుడుపూడి సత్తిబాబు తెలిపారు. సోమవారం స్థానిక 3 వ వార్డులో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారుఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజలకు ఇంకా ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా తమకు ఏ ఇబ్బందులూ లేవని, గతంలో వైసీపీ పాలనలో చాలా ఇబ్బందులు ఉండేవని ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక తమకు ఇద్దరు పిల్లలు ఉంటే ఇద్దరికీ ముగ్గురు పిల్లలు ఉంటే ముగ్గురికి తల్లికి వందనం నగదు వేశారని మహిళలు సంతోషంతో చెబుతున్నారని పేర్కొన్నారు.గత వైసీపీ పాలనలో ఇంటిలో ఒక బిడ్డకే అమ్మ ఒడి నగదు జమ చేసేవారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటూంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకంలో భాగంగా నగదు జమ చేశారని ఆయన చెప్పారు. వైసీపీ పాలనలో రేషన్ కార్డులు లేని వారికి కొత్త కార్డులు జారీ చేయలేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రాజమండ్రి సిటీలోనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చొరవతో 5,200 కొత్త రేషన్ కార్డులు అందచేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి సంక్షేమం సమానంగా జరుగుతున్నాయని, రాజధాని అమరావతి పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకంలో నగదు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం: జూలై 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి.సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 165 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియపై ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడి అభిప్రాయాన్ని సేకరించినప్పుడు ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందాను అనే సమాధానం ఇచ్చేలా సమస్యను పరిష్కరించాలన్నారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన

**ఫిర్యాదులలో కొన్ని ఇలా ఉన్నాయి**

- భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామం నివాసి పేరిచర్ల చంద్రకాంతం (84) నాకు ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారని, నా కుమారులు నాకు వైద్యం చేయించడం గాని, భోజనం గాని పెట్టడం లేదని, నా చిన్న కుమారుడు పేరేచర్ల నరసింహ రాజు నాకు ఉన్న 242 చదరపు గజాల స్థలాన్ని హాస్పిటల్ కి వెళ్దామని చెప్పి రిజిస్టర్ ఆఫీస్ కి తీసుకెళ్లి బలవంతంగా వేలిముద్రలు వేయించుకొని రాయించుకున్నారని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ పూర్వపరాలను పరిశీలించి వయోవృద్ధుల చట్టం ప్రకారం తగు చర్యలకు ఫైల్ ను సిద్ధం చేయాలని వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గా ప్రసాద్ ను ఆదేశించారు.

-రొయ్యలు పట్టుబడి సమయంలో తూకాలలో జరుగుతున్న మోసాలపై పశ్చిమ గోదావరి జిల్లా రొయ్య రైతుల వెల్ఫేర్ ఫెడరేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ద్రుష్టికి తీసుకువచ్చారు. సరైన స్థిరీకరణ జరిగిన తూకా యంత్రాలను అమ్ముతున్నారా లేదా అనే విషయంలో సంబంధిత అధికారులతో ఆకస్మిక తనిఖీలు జరిపించాలని, తక్కువ తూకాలు చూపి మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ, రైతుల ఫిర్యాదుల పై స్పందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు.

-వీరవాసరం మండలం నందమూరు గురువుకు చెందిన చింత వెంకన్న వయస్సు 62 సంవత్సరాలు అర్జీ సమర్పిస్తూ తాను బ్రెయిన్ స్ట్రోక్ వల్ల పూర్తిగా మంచానికే పరిమితమై ఉన్నానని, నిత్య జీవిత అవసరాలన్నీ ఇతరుల సహాయంతోనే పూర్తి చేసుకోవలసిన పరిస్థితిలో ఉన్నానన్నారు. ఇటువంటి స్థితిలో నాకు వైద్య సహాయం మరియు జీవనాధారం కొరకు ప్రభుత్వం వారు అందిస్తున్న 15,000 రూపాయాల పింఛన్ మంజూరు చేయాలని

- యలమంచిలి మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు రూతమ్మ అర్జీని సమర్పిస్తూ, తనకు ఒంటరి మహిళ పింఛన్ మంజూరు అయిందని, ఇటీవల ఉపాధి కొరకు గల్ఫ్ వెళ్ళడం జరిగిందని, అక్కడ అనారోగ్య కారణంగా వైద్యం చేయించుకుని ఆరు నెలల తదుపరి అడవిపాలం గ్రామానికి వచ్చానన్నారు. ఒంటరి మహిళ పింఛను కొరకు సచివాలయంలో సంప్రదించగా ఆరు నెలలు తీసుకోకపోవడం వల్ల పింఛన్ రద్దు చేయడం జరిగింది అన్నారు. దయచేసి నా ఒంటరి మహిళ పింఛను తిరిగి పునరుద్ధరించవలసిందిగా కోరారు.
- భీమవరం మండలం జొన్నలగరువు చిన్న పేటకు చెందిన బొడ్డు రాజేశ్వరి అర్జీని సమర్పిస్తూ, తనకు జొన్నలగరువులో ఐదు సెంట్లు స్థలం ఉందని నాలుగు ప్రక్కల రోడ్డు ఉండటంవల్ల అరసెంటు భూమి తగ్గిందని దయచేసి సర్వే చేయించి ఐదు సెంట్లు స్థలం ఇప్పించాలని కోరారు.

-వీరవాసరం మండలం ఉత్తర పాలెం పంచాయితీ పడమటి పాలెం గ్రామానికి చెందిన పితాని అర్జున్ రావు పడమటిపాలెం గ్రామంలో కొత్తగా రేషన్ షాప్ పెట్టుకోవడానికి అనుమతి కొరకు అర్జీని సమర్పించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర్రావు, భీమవరం మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, డిపిఓ ఎన్.రామ్నాథ్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి, వయోవృద్ధుల ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ విక్టరీ వచ్చినా..
# 3వ టెస్ట్‌లో రెండు మార్పులు

**ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన టీమిండియా రెండో టెస్ట్ మ్యాచ్‌లో పునరాగమనం చేసింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టును సరిగ్గా 336 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో 5 మ్యాచ్ ల సిరీస్ 1-1తో సమమైంది.**



ఇప్పుడు సిరీస్ సమం కావడంతో, టీం ఇండియా మూడో మ్యాచ్ కు సిద్ధం కావాలి. జులై 10 నుంచి లండన్ లోని లార్డ్స్ లో జరగనున్న ఈ మ్యాచ్ కు భారత జట్టు తన ప్లేయింగ్ స్క్వాడ్ లో మార్పులు చేయడం దాదాపు ఖాయం. ముఖ్యంగా, టీం ఇండియా ప్లేయింగ్ %*×% లో రెండు మార్పులు ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే, లార్డ్స్ టెస్ట్‌లో టీం ఇండియా పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మైదానంలో ఉండటం ఖాయం. అందువల్ల, ఎడ్జ్‌బాస్టన్‌లో ఆడిన పేసర్లలో ఒకరు ప్లేయింగ్ స్క్వాడ్‌కు దూరంగా ఉంటారు. దీని ప్రకారం, గత రెండు మ్యాచ్‌ల్లో పేలవ ప్రదర్శన ఇచ్చిన ప్రసీద్ కృష్ణకు ఖచ్చితంగా గేట్ పాస్ లభిస్తుందని చెప్పవచ్చు. లార్డ్స్‌లో ఆల్ రౌండర్ స్థానంలో మరో పేసర్‌ను రంగంలోకి దించే అవకాశాన్ని తోసిపుచ్చలేం. ఎందుకంటే, ఇటీవల ఈ మైదానంలో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా నలుగురు పేసర్లను రంగంలోకి దించాయి. అలాగే, ఈ పిచ్ ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. అందువల్ల, టీమ్ ఇండియా ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా రంగంలోకి దించే అవకాశం ఉంది. దీని ప్రకారం, మూడవ టెస్ట్ మ్యాచ్‌కు టీమ్ ఇండియా ఆడే 11 మంది ఆటగాళ్ల జాబితా ఈ క్రింది విధంగా ఉంటుంది.

భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా.

# ఇంగ్లండ్ వెన్ను విరిచాడని..

## బర్మింగ్‌హామ్ వీధుల్లో ఆకాష్ దీప్‌పై పాట.. అసలైన విక్టరీ ఇదేనంటోన్న ఫ్యాన్స్

**ఇంగ్లాండ్‌తో జరిగిన ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌లో భారత్ 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంలో ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ కీలక పాత్ర పోషించాడు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి ఆకాశ్ దీప్ మొత్తం 10 వికెట్లు పడగొట్టి మెరిశాడు. ఇంగ్లీష్ గడ్డపై ఒక టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన రెండవ భారత ఫాస్ట్ బౌలర్‌గా అతను నిలిచాడు. ఇటువంటి పరిస్థితిలో, ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్‌కు ఆకాశ్ దీప్ సింగ్ ఇచ్చిన గాయం చాలా కాలం గుర్తుండిపోతుందని స్పష్టంగా తెలుస్తుంది.**






ఆకాష్ దీప్ సింగ్ డేంజరస్ బౌలింగ్ కారణంగా బర్మింగ్‌హామ్ వీధుల్లో గిటార్ పట్టుకుని ఒక ఇంగ్లాండ్ అభిమాని ఒక పాటను కంపోజ్ చేశాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో, ఒక వ్యక్తి గిటార్ వాయిస్తూ 'ఓ ఆకాష్ దీప్, నువ్వు ఇంగ్లాండ్‌ను అహాన్ని బద్దలు కొట్టావ్' అని పాడుతున్నాడు. అంతేకాకుండా, ఆ పాటను చూసి ప్రజలు నవ్వులు పూయించారు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌లో, ఆకాష్ దీప్ డేంజరస్ బౌలింగ్‌తో ఇంగ్లాండ్ విలవిలలాడింది. టీమ్ ఇండియా అన్ని విభాగాలలో ఇంగ్లాండ్‌పై ఆధిపత్యం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 587 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఆ తర్వాత బౌలింగ్‌లో టీమ్ ఇండియా ఇంగ్లాండ్‌ను 407 పరుగులకే పరిమితం చేసి 180 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ ఇన్నింగ్స్‌లో, మహ్మద్ సిరాజ్ 6 వికెట్లు పడగొట్టగా, ఆకాష్ దీప్ సింగ్ 4 వికెట్లు పడగొట్టాడు.

ఆ తర్వాత, టీం ఇండియా రెండవ ఇన్నింగ్స్‌లో 427 పరుగులు చేసి ఇంగ్లాండ్‌కు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని ఇచ్చింది. మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన ఆకాష్‌దీప్ రెండవ ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు పడగొట్టాడు. ఆకాష్‌దీప్ ఈ అద్భుతమైన బౌలింగ్ కారణంగా, టీం ఇండియా ఇంగ్లాండ్‌ను 271 పరుగులకు ఆలౌట్ చేసి 336 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది.

టీం ఇండియా విజయానికి ఆకాష్ దీప్ చేసిన గొప్ప కృషి ఇది. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన. మ్యాచ్ తర్వాత ఆకాష్ మాట్లాడుతూ, గత రెండు నెలలుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న నా సోదరికి ఈ ప్రదర్శనను అంకితం చేస్తున్నానని అన్నారు. నా సోదరికి రెండు నెలల క్రితం క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. నా ప్రదర్శనతో ఆమె చాలా సంతోషంగా ఉంది. ఇది ఆమె ముఖంలో మళ్ళీ చిరునవ్వు తెప్పిస్తుందని ఆయన అన్నారు.

# ఏడుగురు మిత్రులతో బర్త్‌డే సెలబ్రేషన్స్..

## 'ధోనీ 7 షేడ్స్' వీడియో చూస్తే గూస్‌బమ్స్..

**క్రికెట్ ప్రపంచంలో మహేంద్రుడు, టీమిండియా మాజీ కెప్టెన్ ఎం.ఎస్. ధోనీ జులై 7న తన 44వ పుట్టినరోజును ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. తన సహచర ఆటగాళ్లు, సన్నిహితులు, అభిమానుల ఆశీస్సుల మధ్య ధోనీ తన పుట్టినరోజు వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించుకున్నాడు. ఈ వేడుకల్లో భాగంగా, ధోనీ తన ఏడుగురు ఆప్త మిత్రులతో కలిసి పుట్టినరోజు కేకును కట్ చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అభిమానులు తమ ప్రియమైన 'తలా'కు శుభాకాంక్షలు వెల్లువెత్తించారు.**



ధోనీ పుట్టినరోజు సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ ఛానెల్ ఒక ప్రత్యేకమైన వీడియోను విడుదల చేసింది. 'ధోనీ 7 షేడ్స్' పేరుతో విడుదలైన ఈ వీడియో ధోనీ కెరీర్‌లోని ఏడు ముఖ్యమైన దశలను, అతని వ్యక్తిత్వంలోని విభిన్న కోణాలను అద్భుతంగా ఆవిష్కరించింది. కెప్టెన్‌గా, ఫినిషర్‌గా, వికెట్ కీపర్‌గా, మెంటార్‌గా, అత్యుత్తమ మ్యాచ్ విన్నర్‌గా, కుటుంబ సభ్యుడిగా, ఇంకా ఎన్నో రూపాల్లో ధోనీ చూపిన అసాధారణ ప్రదర్శనను ఈ వీడియో కళ్లకు కట్టింది. స్టార్ స్పోర్ట్స్ ఈ వీడియోను విడుదల చేయడంతో ధోనీ అభిమానులు మరింత ఆనందంలో మునిగిపోయారు.

క్రికెట్ చరిత్రలో ధోనీ ఒక చెరగని ముద్ర వేశారు. ఐసీసీ అందించే మూడు ప్రధాన ట్రోఫీలను (టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ) గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ చరిత్ర సృష్టించారు. అతని కెప్టెన్సీ, కూల్‌నెస్, ఒత్తిడిలో కూడా అద్భుతంగా రాణించే సామర్థ్యం అతన్ని 'కెప్టెన్ కూల్'గా మార్చాయి. బ్యాట్స్‌మెన్‌గా మ్యాచ్‌లను ముగించే అతని శైలి, వికెట్ కీపర్‌గా అతని చురుకుదనం అతన్ని ఆల్‌రౌండర్‌గా నిలబెట్టాయి.

44వ వసంతంలోకి అడుగుపెట్టిన ధోనీకి క్రికెట్ అభిమానులు, ప్రముఖులు, సహచర ఆటగాళ్లు శుభాకాంక్షలు తెలిపారు. మైదానంలో ధోనీ లేకపోయినా, అతని జ్ఞాపకాలు, అతను అందించిన విజయాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయి. ఈ పుట్టినరోజు సందర్భంగా ధోనీకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆశిద్దాం.

# టీటీఈ నుంచి వరల్డ్ ఛాంపియన్ వరకు..

## పద్మశ్రీ నుంచి హాల్ ఆఫ్ ఫేమ్ వరకు

## కెప్టెన్ కూల్ అందుకున్న అవార్డ్లు ఇవే !



**భారత క్రికెట్ చరిత్రలో తనదైన ముద్ర వేసి, కోట్లాది మంది అభిమానుల మనసుల్లో నిలిచిపోయిన 'కెప్టెన్ కూల్' ఎం.ఎస్. ధోనీ నేడు 44వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. మైదానంలో తన ప్రశాంతమైన వైఖరితో, మెరుపు వేగంతో తీసుకునే నిర్ణయాలతో భారత్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించిన ధోనీ ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. 1981లో బీహార్‌లోని (ప్రస్తుతం జార?ండ్) రాంచీలో జన్మించిన ధోనీ, ప్రపంచ క్రికెట్‌లోని అత్యంత సక్సెస్ ఫుల్ కెప్టెన్లలో ఒకరిగా నిలిచారు. ఇంటర్నేషనల్ క్రికెట్?కు గుడ్ బై చెప్పిన తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఇప్పటికీ ఆడుతూనే ఉన్నారు. గత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా మరోసారి చెన్నై పగ్గాలు చేపట్టి తన నాయకత్వ పటిమను చాటుకున్నారు.**

ధోనీ రాజ్‌పుత్ కుటుంబంలో పుట్టారు. ఆయన తండ్రి పేరు పాన్ సింగ్, తల్లి పేరు దేవకీ దేవి. ధోనీ తన తోబుట్టువులలో అందరికంటే చిన్నవాడు. డీఏవీ జవహర్ విద్యా మందిర్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసిన ధోనీ, మొదట గోల్ కీపర్‌గా ఫుట్‌బాల్ ఆడేవారు. అయితే, కోచ్ సలహా మేరకు క్రికెట్ వైపు అడుగులు వేశారు. 2001 నుంచి 2003 వరకు ధోనీ రైల్వేలో ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్(టీటీఈ)గా కూడా పనిచేశారు. మొదట్లో ధోనీ ఆటతో పాటు ఆయన పొడవైన జుట్టుతో ఆడపిల్లల కలల రాకుమారుడిగా ఓ వెలుగు వెలిగాడు. తన దూకుడైన ఆటతీరు కారణంగా ఆయనకు అభిమానులు చాలా తక్కువ సమయంలోనే పెరిగిపోయారు. 2007లో ధోనీ సారథ్యంలో టీమిండియా తొలి టీ20 వరల్డ్ కప్‌ను గెలవడంతో దేశవ్యాప్తంగా ధోనీ మేనియా మొదలైంది. ఆ తర్వాత 2011లో వన్డే వరల్డ్ కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచి, ధోనీ భారత క్రికెట్ చరిత్రలో ఒక స్టార్‌గా ఎదిగారు. భారత జట్టును అన్ని ఫార్మాట్లలో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లిన ఘనత కూడా ధోనీకే దక్కుతుంది.

### ధోనీ ఖాతాలో 8 అరుదైన అవార్డులు

తన అద్భుతమైన కెరీర్‌లో ధోనీ ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి

1. మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు (2008): క్రీడలలో అత్యున్నత పురస్కారం.
2. పద్మశ్రీ అవార్డు (2009): భారత ప్రభుత్వం అందించే నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం.
3. ఐసీసీ పీపుల్స్ ఛాయిస్ అవార్డు (2013): అభిమానుల ఓట్లతో దక్కించుకున్న గౌరవం.
4. పద్మ భూషణ్ (2018): భారత ప్రభుత్వం అందించే మూడవ అత్యున్నత పౌర పురస్కారం.
5. ఐసీసీ మెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ది డికేడ్ (కెప్టెన్, వికెట్ కీపర్) %-% 2011-2020: దశాబ్దపు ఉత్తమ వన్డే జట్టుకు కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా ఎంపిక.
6. ఐసీసీ మెన్స్ టీ20 టీమ్ ఆఫ్ ది డికేడ్ (కెప్టెన్, వికెట్ కీపర్) %-% 2011-2020: దశాబ్దపు ఉత్తమ టీ20 జట్టుకు కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా ఎంపిక.
7. ఐసీసీ స్పిరిట్ ఆఫ్ ది క్రికెట్ అవార్డ్ ఆఫ్ ది డికేడ్ %-% 2011-2020: క్రీడా స్ఫూర్తిని చాటినందుకు దశాబ్దపు అవార్డు.
8. ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్ (2020): క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప ఆటగాళ్లను సత్కరించే గౌరవం.

కెప్టెన్‌గా ధోనీ రికార్డులు 2007 టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత 2008లో ఎం.ఎస్.ధోనీని అన్ని ఫార్మాట్లకు భారత కెప్టెన్‌గా నియమించారు. ఆయన కెప్టెన్‌గా మొత్తం 332 అంతర్జాతీయ మ్యాచ్‌లు (60 టెస్టులు, 200 వన్డేలు, 72 టీ20లు) ఆడారు. ఈ మ్యాచ్‌లలో భారత్ 179 మ్యాచ్‌లలో విజయం సాధించగా, 120 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. ధోనీ కెప్టెన్సీలోనే భారత జట్టు క్రికెట్ ప్రపంచంలో ఒక

# టీమిండియాలో అరుదైన డైమెండ్..

## 5 ఏళ్లుగా 5 అద్భుత విజయాల్లో అండగా నిలిచిన ఒకే ఒక్కడు



ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించిన తర్వాత, టీం ఇండియా ఆనందానికి అవధులు లేవు. ఈ విజయానికి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అతిపెద్ద సహకారం అందించగా, ఆకాశ్‌దీప్ కూడా అద్భుతంగా బౌలింగ్ చేసి తనవంత పాత్ర పోషించాడు. ఈ క్రమంలో మహ్మద్ సిరాజ్ కూడా తన బౌలింగ్‌తో ఇంగ్లండ్ జట్టును ఢీలా పడేలా చేశాడు. గత ఐదు సంవత్సరాలలో ఈ బౌలర్ ఐదు అద్భుతాలు చేశాడని సిరాజ్ గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గత ఐదు సంవత్సరాలలో భారత జట్టు ఐదు విజయాలను సాధించింది. బహుశా ఎవరూ ఊహించలేదు. కానీ, ఈ అద్భుతమైన విషయం ఏమిటంటే ఈ ఐదు విజయాలలో సిరాజ్ పాలుపంచుకున్నాడు. విరాట్, రోహిత్, బుమ్రా కాదు.. ఈ ఐదు అద్భుత విజయాలకు అతను మాత్రమే సాక్షి.

1. గబ్బా గర్వం విచ్ఛిన్నమైన వేళ: గత ఐదు సంవత్సరాలలో టీం ఇండియా సాధించిన అతిపెద్ద, మొదటి విజయం 2021 సంవత్సరంలో జరిగింది. ఆస్ట్రేలియాను భారత్ 3 వికెట్ల తేడాతో ఓడించింది. గబా మైదానాన్ని ఆస్ట్రేలియా అభేద్యమైన కోటగా భావించింది. కానీ, టీం ఇండియా దానిని ఛేదించేసింది. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో సిరాజ్ ఐదు వికెట్లు పడగొట్టాడు.

2. సెంచూరియన్‌లో సూపర్ విక్టరీ: 2021 సంవత్సరంలోనే, సెంచూరియన్ మైదానంలో భారత జట్టు దక్షిణాఫ్రికాను ఓడించింది. ఈ విజయం 113 పరుగుల తేడాతో దక్కింది. సిరాజ్ నైపుణ్యం ఈ మ్యాచ్‌లో కూడా కనిపించింది. ఈ మ్యాచ్‌లో సిరాజ్ కేవలం 3 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. కానీ, రెండవ ఇన్నింగ్స్‌లో కీగన్ పీటర్సన్, క్వింటన్ డి కాక్‌లను అవుట్ చేయడం ద్వారా టీమ్ ఇండియాకు విజయాన్ని అందించాడు.

3. కేప్ టౌన్‌లో సిరాజ్ ఫైర్: గత సంవత్సరం కేప్ టౌన్‌లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా దక్షిణాఫ్రికాను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయానికి హీరో మొహమ్మద్ సిరాజ్. మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. కేప్ టౌన్ లోని ఫాస్ట్ పిచ్ పై సిరాజ్ కేవలం 15 పరుగులకు 6 వికెట్లు పడగొట్టగా, దక్షిణాఫ్రికా జట్టు కేవలం 55 పరుగులకే కుప్పకూలింది.

4. పెర్త్, ఎడ్జ్‌బాస్టన్‌లో అద్భుతాలు: గత సంవత్సరం, పెర్త్ టెస్ట్ గెలిచి భారత జట్టు చరిత్ర సృష్టించింది. ఆ మ్యాచ్‌లో సిరాజ్ 5 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా 295 పరుగుల తేడాతో గెలిచింది. ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్‌లో టీం ఇండియా విజయ జెండాను ఎగురవేసింది. ఈసారి కూడా సిరాజ్ తన బలాన్ని చూపించాడు. సిరాజ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు, రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ తీశాడు. ఈ విధంగా, ఈ ఐదు చారిత్రాత్మక విజయాల్లో పాలు పంచుకున్న ఏకైక ఆటగాడిగా సిరాజ్ నిలిచాడు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక



# ఢిల్లీలోని స్టేడియంలో పెద్ది క్రికెట్ మ్యాచ్ ఫైనల్..
# బుచ్చిబాబు ప్లానింగ్ మాములుగా లేదు..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది' . గత కొద్ది రోజులుగా ఈ మూవీ షఉటింగ్ శరవేగంగా జరుగుతోంది. రా రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇటీవల రిలీజ్ అయిన గ్లింప్స్‌లో చరణ్ క్రికెట్ బ్యాట్ పట్టుకుని షాట్స్ కొడుతున్న సీన్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఈ గ్లింప్స్ ద్వారా పెద్ది చిత్రంలో క్రికెట్ నేపథ్యంలో కూడా కొన్ని కీలక సన్నివేశాలు ఉండబోతున్నాయని స్పష్టమైంది.ప్రస్తుతం ఈ సినిమా మౌలాలి రైల్వే స్టేషన్ వద్ద షఉటింగ్ జరుపుకుంటోంది. ఆ తర్వాత యూనిట్ నాసిక్ వెళ్లి కొన్ని కీలక సన్నివేశాలను షఉట్ చేయనుంది. ఇప్పటికే మైసూరు, రామోజీ ఫిలిం సిటీలో ప్రత్యేకంగా వేసిన సెట్లలో పలు షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు.

తాజా సమాచారం ప్రకారం, క్లైమాక్స్‌లో భారీ క్రికెట్ మ్యాచ్ జరగనుండగా, అందులో రామ్ చరణ్ ఒక ఆటగాడిగా కనిపించి జట్టును గెలిపిస్తాడని టాక్ వినిపిస్తోంది. ఈ క్లైమాక్స్ సీన్‌ను ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంలో చిత్రీకరించాలని మేకర్స్ భావిస్తున్నారు. ఈ మేరకు అక్కడి నిర్వాహకులతో చర్చలు కూడా జరుపుతున్నట్టు టాలీవుడ్ వర్గాల సమాచారం. స్టేడియంలో లైవ్ క్రౌడ్, లైట్ అండ్ సౌండ్ ఎఫెక్ట్స్‌తో రియలిస్టిక్ క్రికెట్ విజువల్స్‌ను చూపించేందుకు ప్లాన్ చేస్తున్నారట. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్ చరణ్ కు జోడిగా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తుండటం మరో విశేషం. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం మార్చ్ 27, 2026న విడుదల కానుంది అని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. స్పోర్ట్స్ డ్రామా, మాస్ ఎమోషన్, క్రికెట్ ఎలిమెంట్స్ అన్నీ కలిపి 'పెద్ది' సినిమా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చేలా కనిపిస్తోంది. రామ్ చరణ్ కొత్త లుక్, పాత్రలోని ఇంటెన్సిటీ, క్లైమాక్స్ లో క్రికెట్ విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి.






# కుటుంబాన్ని చాలా మిస్ అవుతున్న రష్మిక..
# ఏడాదిన్నర నుండి ఇంటికే వెళ్లలేదు..

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది రష్మిక . ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది%ా% సెలవు దొరక్క ఏడుపొస్తుంది."కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటుంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది.ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులేవాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి" అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు పెడుతున్నారు.

# చిరంజీవి సినిమాలో గెస్ట్ రోల్‌పై వెంకటేశ్ క్లారిటీ



ప్రముఖ నటుడు విక్టరీ వెంకటేశ్ తన రాబోయే చిత్రాల గురించి కీలక ప్రకటన చేసి అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఇటీవల అమెరికాలో జరిగిన 'నాట్స్ 2025' వేడుకల్లో పాల్గొన్న ఆయన, మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించనున్నట్లు వస్తున్న వార్తలకు పూర్తి స్పష్టత ఇచ్చారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ధ్రువీకరించడంతో, చిరంజీవి, వెంకీ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న కలయిక నిజం కాబోతుందని ధ్రువపడింది.


## మెగాస్టార్‌తో వెంకీ కలయిక ఖాయం!

ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ, "మెగాస్టార్ చిరంజీవి గారి సినిమాలో నేను ఒక అతిథి పాత్రలో కనిపించబోతున్నాను. నా పాత్ర చాలా ఫన్నీగా ఉండి ప్రేక్షకులకు మంచి నవ్వులు పంచుతుంది" అని తెలిపారు. ఈ ప్రకటనతో, దశాబ్దాలుగా ఊహాగానాలకు తెరపడింది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిరంజీవి 157వ చిత్రంలోనే వెంకటేశ్ నటించనున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి తన అసలు పేరు శివశంకర వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ కాంబినేషన్ వెండితెరపై ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఒకవైపు మెగాస్టార్ చిరంజీవి, మరోవైపు విక్టరీ వెంకటేశ్ హాస్యం మేళవించి చేసే వినోదం సినీ ప్రియులకు ఒక కొత్త అనుభూతిని అందిస్తుందని ఆశిస్తున్నారు. ఈ సినిమా విడుదల కోసం ఇరు వర్గాల అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

## వెంకటేశ్, చిరు కలిసి ఓ క్రేజీ ప్రాజెక్ట్ ప్లాన్?

మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఇద్దరూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ కోసం కలవనున్నట్టు టాలీవుడ్ వర్గాల్లో చర్చ. వెంకటేశ్, చిరంజీవి సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించే అవకాశాలపై ఇప్పటికే పెద్ద ఎత్తున ఊహాగానాలు నడుస్తున్నాయి.

# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రవితేజ తమ్ముడి కుమారుడు



## టాలీవుడ్‌లో కొత్త వారసుడు: మాధవ్ రాజ్ భూపతి ఎంట్రీ!

టాలీవుడ్‌లో వారసుల ప్రవేశం అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ. అగ్ర కథానాయకుల కుటుంబాల నుంచి కొత్త తరం నటులు సినీ రంగంలోకి అడుగుపెడుతూనే ఉన్నారు. ఈ కోవలోనే తాజాగా మాస్ మహారాజా రవితేజ కుటుంబం నుంచి మరో యువ కథానాయకుడు తెలుగు తెరకు పరిచయం కాబోతున్నాడు. రవితేజ తమ్ముడు రఘు కుమారుడైన మాధవ్ రాజ్ భూపతి హీరోగా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఆయన నటించిన తొలి చిత్రం ఇప్పటికే పూర్తయినప్పటికీ, కొన్ని కారణాల వల్ల దాని విడుదల వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 'మారెమ్మ' అనే ఆసక్తికరమైన చిత్రంతో మాధవ్ ప్రేక్షకుల ముందుకు రాబోతుండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రం మాధవ్‌కు ఎలాంటి విజయాన్ని అందిస్తుంది, రవితేజ వారసుడిగా ఆయన ఎలాంటి ప్రభావం చూపుతాడు అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ప్రచార కార్యక్రమాలు, విడుదల తేదీ మరియు అంచనాలు

'మారెమ్మ' చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను మొదలుపెడుతూ, సోమవారం సాయంత్రం సినిమా యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలయ్యే సమయానికి, ఈ వ్యాసం రాస్తున్న ప్రస్తుత సమయం జూలై 7, 2025, మధ్యాహ్నం 12:32:49 %ూవీ ×ూ% అవుతుంది కాబట్టి, పోస్టర్ అప్పటికే విడుదలై ఉండవచ్చు. పోస్టర్ విడుదలైన తర్వాత సినిమాపై మరింత హైప్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది. అలాగే, ఆగస్టు నెలలో సినిమా గ్లిమ్స్‌ను (చిన్న వీడియో టీజర్) రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ గ్లిమ్స్ సినిమా కథా నేపథ్యం, మాధవ్ నటన గురించి ఒక స్పష్టమైన అవగాహనను ఇస్తుందని భావిస్తున్నారు. నిజానికి, మాధవ్ హీరోగా నటించిన తొలి చిత్రం 'మిస్టర్ ఇడియట్' షఉటింగ్ పూర్తయినప్పటికీ, కొన్ని కారణాల వల్ల దాని విడుదల నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో, 'మారెమ్మ' చిత్రంతోనే మాధవ్ అధికారికంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాతలు ఈ చిత్రాన్ని ఈ ఏడాది దసరా పండుగ కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పెదనాన్న రవితేజను స్ఫూర్తిగా తీసుకుని సినిమాల్లోకి అడుగుపెడుతున్న మాధవ్, 'మారెమ్మ' చిత్రంతో ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటాడో, రవితేజ మాదిరిగానే మాస్ ఆడియన్స్‌ను మెప్పిస్తాడో లేదో వేచి చూడాలి. ఈ సినిమా మాధవ్‌కు మంచి బ్రేక్ ఇస్తుందని చిత్ర యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339